తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం 29 జూలై 2025 | పేజీలు : 08
Follow :



- పైసల వర్షం కురిపిస్తామని రూ.21 లక్షల కాజేసిన ముఠా ముఠా అరెస్ట్
- రూ.18 లక్షలు రికవరీ చేసిన చేవెళ్ల పోలీసులు
- ముడిమ్యాల కంచెలో జరిగిన సంఘటన

# డబ్బుల వర్షం పేరుతో మోసం

చేవెళ్ల, జూలై 28 (జనంసాక్షి) : పైసల వర్షం కురిపిస్తామని రూ.21 లక్షల కాజేసిన ముఠాను చేవెళ్ల పోలీసులు అరెస్ట్ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. చేవెళ్ళ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 25న ముడిమ్యాల కంచెలో జగిగిన సంఘటన, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాలప్రకారం... ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన చేవెళ్ళ పోలీసులు 5 గురిని అరెస్టు చేసి రూ.18 లక్షల నగదు, గ్రాము బంగారు కాయిన్ తో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మనోరంజన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పేర్లతో కూడిన 500 రూపాయల, 54 ఫేక్ నోట్ల కట్టలు, 100 రూపాయల 8 ఫేక్ నోట్ల కట్టలు స్వాధీనం చేసుకుని 5 మందిని రిమాండ్ చేశారు. మహారాష్ట్ర నాందేడు కు చెందిన శిద్దేశ్వర్ దత్త వంకదే (యోగేంద్ర) తండ్రి దత్త రాంరావ్, ప్రకాష్ మరొాట్రావు మాదవి తండ్రి మారుతి రావ్ ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సింగరేణి ధర్మేందర్ తండ్రి కిషన్ రావ్, పెద్దపల్లికి చెందిన ములుకుంట్ల సంజీవ్ కుమార్ తండ్రి రాములు, మంచిర్యాలకు చెందిన కోమాండ్ల శ్రీనివాస్ తండ్రి నర్సయ్య, మహారాష్ట్ర చెందిన దేవరావు షిండే, ప్రశాంత్ పాటిల్ అనే ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. వీళ్లనుకూన్న పతకం ప్రకారం ముందుగా బారిష్ (పైసల వర్షం) కురిసినట్లు ఒక డెమో చేసి ప్రజలను నమ్మిస్తారు. డెమోలో అసలైన నోట్లను పూల మధ్యలో పెట్టి బారిష్ (పైసల వర్షం) కురిసినట్లు చూయించి, తర్వాత ఫేక్ నోట్లు గాని, లేకపోతే ఈ కేసులో చేసినట్లు ప్రజల డబ్బు తీసుకుని పారిపోవడం చేస్తుంటారు. వాళ్ళు ముందుగా వేసుకున్న పథకం ప్రకారం వచ్చేటప్పుడు ఫిర్యాదారుని కారులోనే వచ్చి, ఫిర్యాదుదారునికి తెలియకుండా వేరే కారు తెప్పించుకుని, పూజ చేస్తామని నమ్మబలుకుతరు. పసుపు కుంకుమలతో ముగ్గులు వేసి, నిమ్మకాయలు, అగరుబత్తీలు పెట్టి, ఫోనులు స్విచ్ ఆఫ్ చేయిస్తరు. పూజ సమయంలో పెద్ద పెద్ద శబ్దాలు కాంతులు (వెలుగులు) వస్తాయని నమ్మబాలుకుతరు. దానికి మీరు తట్టుకోవడం సాధ్యం కాదని బయపెడుతరు. అది మాకే సాధ్యమని నమ్మబలికి, బాధితుల కారులో కూర్చోబెట్టి, డబ్బు తీసుకుని పరారైపోతారని పోలీసులు తెలిపారు.

**నకిలీ నోట్లు.. నకిలీ నమ్మకం**

వీరి వద్ద నుంచి పోలీసులు నకిలీ నోట్లు, పూజా సామాగ్రి, బంగారు పూతల కలపబెట్టలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం దాదాపు రూ. 21 లక్షల వరకు మోసానికి సంబంధించి ఆధారాలు లభించాయి. కేసును విచారిస్తున్న పోలీసుల ప్రకారం, వీరి ముఠా గతంలో కూడా ఈ తరహా మోసాలకు పాల్పడిన రికార్డులు ఉన్నాయని అనుమానిస్తున్నారు.

**పోలీసుల హెచ్చరిక.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

ఇలాంటి మోసాలకు చెక్ పెట్టే విషయంలో పోలీసులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. 'ఆధ్యాత్మికత పేరిట డబ్బులు వస్తాయన్న భావన నమ్మకండి. ఇలాంటి ముఠాలు ముందు మాయ మాటలతో మీ నమ్మకాన్ని కొంటాయి. ఆ తర్వాత డబ్బు గుంజి పారిపోతాయని చేవెళ్ల పోలీసులు హెచ్చరిస్తున్నారు. పూజల పేరుతో డబ్బులు అడిగే వారి గురించి వెంటనే సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

## చేవెళ్ల నూతన ఎస్సైగా తేజశ్రీ బాధ్యతల స్వీకరణ



**చేవెళ్ళ, జూలై 28 (జనంసాక్షి) :** చేవెళ్ల నూతన ఎస్సైగా సోమవారం తేజశ్రీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇంతకు ముందు జీడిమెట్ల ఎస్సైగా విధులు నిర్వహించారు. ఎస్సై తేజశ్రీ, సీఐ భూపాల్ శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై తేజశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై తేజశ్రీ మాట్లాడుతూ...మండల మున్సిపల్ లోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ మండల, మున్సిపల్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండల, మున్సిపల్ ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని తెలియజేశారు.



## కూల్ డ్రింక్స్ మూతలతో అక్షరాలను అమర్చిన ఏర్పుమళ్ళ 1వ తరగతి విద్యార్థులు

- ఆకర్షితులైన పరిశీలనకు వచ్చిన అబ్జర్వర్ ఆయుషి
- ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యా బోధన బాగుందని కితాబు

**బొంరాస్ పేట,జూలై 28(జనం సాక్షి):** పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ బోధన పద్ధతుల పరిశీలనలో భాగంగా సోమవారం అబ్జర్వర్ ఆయుషి,చౌదర్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్ తో కలిసి ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతికి చెందిన విద్యార్థులు కూల్ డ్రింక్స్ మూతలతో అక్షరాలను పేర్చిన విధానం పట్ల వారు ఆకర్షితుల య్యారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. నో కాస్ట్, లో కాస్ట్ విధానంలో ఇలాంటి టిఎల్ఎంలను ప్రతి పాఠశాలలో ఉపయోగించి విద్యా బోధన చేయడం ద్వారా విద్యార్థుల సామర్థ్యాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి,ఉపాధ్యాయులు సర్దార్, జ్యోతి తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ మాయమాటలు ప్రజలు నమ్మద్దు

- కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో 100 మంది చేరికలు
- యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- కలిసి కట్టుగా కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

➤ మెయిన్‌లో..

## వ్యాపారస్తులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- వ్యాపారస్తుల సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



➤ మెయిన్‌లో..

# అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి





**షాబాద్, జులై 28(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన అందిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదా రులకు కొత్త రేషన్ కార్డులు అందించారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి, కస్తూరిబా బాలికల కళాశాల అదనపు గది, ల్యాబ్ రూమ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... గత పది సంవత్సరాల కాలం నుండి రేషన్ కార్డు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంవత్సర నర కాలంలోనే అందిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదవాడి ఇంటి కల నెరవేరింది అని అన్నారు. అలాగే గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని కచ్చితంగా నెరవేరుస్తుందని అన్నారు. విద్యపై ప్రత్యేక దృష్టితో అదనపు గదుల నిర్మాణం చేపడుతుందని అన్నారు. మండల పరిధిలోని నాగరగూడ బస్ స్టాప్ విస్తరణకు స్థల పరిశీలన చేశామన్నారు, అలాగే లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లను అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపీడీవో అపర్ణ, తాసిల్దార్ అన్వర్, డిప్యూటీ తహసిల్దార్ మధు, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, వైద్యాధికారి బృందం, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయురాల బృందం, సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు చెందిప్ప జంగయ్య, జనార్దన్ రెడ్డి, కాజా మియా పటేల్, మహేందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవీంద్ర నాయక్, శ్రీనివాస్ గౌడ్, లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గుప్తా, కృష్ణారెడ్డి, అన్వర్, మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిషోర్, శేఖర్, రఫిక్, మాణిక్యం, గౌరీశ్వర్ ముదిరాజ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కెరీర్ లక్ష్యాల పై స్పష్టత, అవగాహన కలిగి ఉండాలి

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు





**హయత్ నగర్, జూలై 28 (జనంసాక్షి):** హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థుల కోసం ఇంగ్లీష్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్, టీఎస్ కేసిలు సంయుక్తంగా 'కెరీర్ గైడెన్స్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన సదస్సు'ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు అకడమిక్ , పోటీ పరీక్షలు తమ కెరీర్ లక్ష్యాల గురించి స్పష్టత, అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యో గాలపై విద్యార్థులను ప్రేరేపించారు ఉద్యోగిగా కాకుండా యజమానిగా మారా లని వారు చెప్పారు. ముఖ్య వక్తగా మహితా హాజరై, మాట్లాడుతూ విద్యా ర్థులకు వివిధ కేంద్ర పోటీ పరీక్షలు, కెరీర్ నిర్మాణ అవకాశాల గురించి వివర ణాత్మక వివరణ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలలో కెరీర్ నిర్మాణ ఎంపికల ప్రాముఖ్యత, అందుబాటులో ఉన్న వివిధ కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ అవకాశాలను వారు తెలియ జేశారు. డాక్టర్ దుర్గా ప్రసాద్, కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇందిర, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. నర్సింహ, ఇంగ్లీష్ విభాగం అధిపతి డాక్టర్ డి.మక్లా, పి. విద్యా సాగర్ కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.దుర్గా ప్రసాద్, డాక్టర్ కృష్ణ మోహన్, డాక్టర్ వెంకటేశ్వర్లు. జెకెసి మెంటర్ వి.నాగరాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,జూలై28(జనంసాక్షి):** నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా మౌలి క వసతులకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని అత్తాపూర్ లో పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ ఎం.సంగీత గౌరీ శంకర్‌తో కలిసి శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారు. అభివృద్ధి పనులుగా మొత్తం రూ. 1.40 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భం గా తేజస్వినగర్, లక్ష్మీ నగర్, రెడ్డి బస్తీ, సిక్ చావని ప్రాంతాలలో రూ. 91 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్, ప్యాచ్ వర్క్‌లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, అత్తాపూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో రూ. 49 లక్షల వ్యయంతో యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వర్షాకాలం దృష్ట్యా యూజీడీ పనులు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృ ద్ధిలో పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా శరవేగంగా అభివృద్ధి పనులు జరిపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, నేతలు మల్లారెడ్డి కొమురయ్య, వెంకటేష్, విజయ్ కుమార్,భాస్కర్‌గౌడ్, సురేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# శ్రీ సాయి నగర్ (ఈస్ట్) కాలనీ నూతన కమిటీని సన్మానించిన సుభాష్ నాయక్

- కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచన



**బోడుప్పల్ జులై 28(జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ ఈస్ట్ కాలనీ నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభి వృద్ధి లక్ష్యంగా అందరిని కలుపుకొని ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ ఈస్ట్ నూతన అధ్యక్షుడు కృష్ణ కాంత్,ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్, కోశాధికారి యాకోబ్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రటరీలు కోటేశ్వరరావు,మధు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికులకు జాప్యం లేకుండా జీతాలు వెంటనే చెల్లించాలి

- ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన
- కార్యదర్శి కె. ఏసు రత్నం



**నిజాంపేట్ జూలై 28 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే కార్మికులకు జీతల జాప్యం సమస్యల పై ఏఐటీయూసీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆశీ. యాదయ్య ఆధ్వర్యంలో సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ షాభీర్ అలీ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమా మహేష్ లు హాజరై వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో కార్మికులకు సరిఅయిన సమయంలో జీతాలు రావటం లేదని. కొంత నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు, బ్యాంకు అధికారులకు సమన్వయ లోపం ఉంది. కనుక వెంటనే నిజాంపేట్ మున్సిపల్ కార్మికులు జీతాలు చెలించాలని, అలాగే నిజాంపేట్ మున్సిపల్ లో పనిచేసే పేద కార్మికులు, ఇల్లులేని వారు చాలామంది ఉన్నాంని, వారికి డబుల్ బెదురూమ్ కేటాయించాలని, నిజాంపేట్ మున్సిపల్ కార్మికులకు సబ్బులు, నూనె డబ్బులు, గ్లోజులు, రేన్ కోట్లు ఇతర సామాన్లుతో కూడిన కిట్‌లు అందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.స్వామి, వి.శ్రీనివాస్, నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

# పీర్ల మజీద్ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న కొలన్ హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ జులై 28 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో మైనారిటీ సోదరులకు నూతన పీర్ల మస్జీద్ ఈద్గా దాత వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరు ల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, కాసాని వీరేష్, కాసాని సుధాకర్, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, మండల్ మైనా రిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ కలీల్ ఖాన్, ఎన్ఎంసి మైనా రిటీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ షకీల్, సయ్యద్ ఫారూఖ్, సయ్యద్ షకీల్, సయ్యద్ సలీమ్, సయ్యద్ అక్బర్, మొహమ్మద్ . మొహమ్మద్ పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 17వ మహాసభను విజయవంతం చేయాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం

**చేవెళ్ల, జూలై 28 (జనంసాక్షి):** సిపిఐ జిల్లా 17వ మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం ప్రభు లింగం పిలుపునిచ్చారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి మల్గారి సత్తి రెడ్డి అధ్యక్షతనలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆగస్టు రెండవ తేదీన మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 17వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ 400 మంది డెలిగేషన్తో జరుగుతుందని, ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకటరెడ్డి హాజరు కానున్నట్లు చెప్పారు. ఈ మహాసభలో నూతన కౌన్సిల్ కార్యవర్గం, నూతన కార్యదర్శిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో పార్టీ నిర్మాణం ప్రజా సంఘాల నిర్మాణము పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ దిశగా నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్



రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి సుభాన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, డాక్టర్ షోరీలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, వడ్ల మంజుల, మీనాక్షి, లలిత. పోచయ్య, ఒగ్గు సత్యనారాయణ, మల్లయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

# శివ నామంతో మారుమోగిన సంగమేశ్వర ఆలయం

- స్వామి వారి దర్శనానికి బారులుతీరిన భక్తులు
- శివలింగానికి శ్రావణమాసం ప్రత్యేక పూజలు

**మొయినాబాద్ జూలై 28 (జనంసాక్షి) :** ఓం నమో శివాయా హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివ నామస్మరణతో సంగమేశ్వర దేవాలయ ప్రాంగణం మారుమోగింది. శ్రావణమాసం మొదటి సోమవారం కావడంతో జంటన గరాల తో పాటు ఆయా ప్రాంతాలు, గ్రామాల నుంచి అధికంగా భక్తులు విచ్చేశారు. ఉదయం 5 గంటలకే ఆలయ పూజారులు గర్భగుడిలో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ముందుగా గణపతి హెూమం, గజస్తంభ పూజలు నిర్వహించి అనంతరం మహామంగళ హారతి సమర్పించారు. విచ్చేసిన భక్తులకు స్వామి వారి దర్శనం ఏర్పాటు చేయగా అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గంటల తరబడి భక్తులు క్యూలో ఉండి శివలింగానికి అభిషేకం చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తు



లకు శ్రావణమాసం కావడంతో ఎత్మార్ పల్లి శేఖర్ రెడ్డి వన భోజనాన్ని ఏర్పాటు చేశారు. శ్రావణ సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## బొంరాస్ పేట తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**బొంరాస్ పేట,జూలై 28(జనంసాక్షి):** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.భూభారతి రెవెన్యూ సదస్సుకు సంబంధించి ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారని ఆరా తీశారు.కార్యాలయంలో పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు.భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని,రైతుల నుండి వచ్చిన అర్జిలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ పద్మావతి,ఆర్ఐ శిరీష,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## శివాలయంలో మాస శివరాత్రి కి ప్రత్యేక పూజలు

**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో శివ కేశవులను ఎంతో నిష్టతో ఆరాధిస్తారు. ఇందులో భాగంగా శ్రావణ పురస్క రించుకొని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గడియా రం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలను చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహిం చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.



## చెట్లు నరుకుతూ జర్నలిస్ట్‌ను బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

**కొందుర్గు (జనంసాక్షి):** అక్రమంగా చెట్లను నరికి అక్రమంగా తరలిస్తూ వ్యాపారం చేస్తు జర్నలిస్టును బెదిరించిన ఇద్దరూ వ్యక్తులపై కొందుర్గు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాద్ నగర్ కు చెందిన ఓ విలేఖరి కొందుర్గు నుండి షాద్ నగర్ వైపు వెళ్తుండగా శ్రీరంగాపూర్ గ్రామ సమీపంలో ఓ లారీలో అక్రమంగా చెట్లు నరికి ఏలాంటి పర్మిషన్ లేకుండా అబ్బాస్ అలియాస్ సలీం, మరియు రజాక్ అనే వ్యక్తులు తరలిస్తున్న విషయాన్ని గమనించిన ఆ జర్నలిస్ట్ చెట్లు నరుకుతున్నారు మీ వద్ద ఏమైనా చెట్లు నరకానికి పర్మిషన్ ఉందా అని అడగడంతో వారు నోరు మెదపకపోవడంతో ఫారెస్ట్ అధికారులకు పిర్యాదు చేసారు. పిర్యాదు చేసిన జర్నలిస్టును ఆ వ్యక్తులు బెదిరించారని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నటు ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు.

## సుద్దకుంటలో తెగిపడిన విద్యుత్ తీగ సాహసం చేసిన లైన్ మెన్ గోపాల్

**బొంరాస్ పేట,జూలై 28 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామ శివారులోని సుద్దకుంటలోకి ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా వరద నీరు వచ్చి నిండుకుండలాగా మారింది.ఆ కుంటలో ఉన్న విద్యుత్ స్తంభానికి వి ద్యుత్ తీగ తెగి నీటి కుంటలో పడడంతో విద్యుత్ నిలిచి పోయింది.దీంతో రైతులు లైన్ మెన్ గోపాల్ కు సమాచారం అందించారు.దీంతో ఆయన సిబ్బ ందితో కలిసి రైతుల సహాయంతో కుంటలోని నీటిలో తెగిపడిన విద్యుత్ తీగ ను లాగి మరమ్మత్తులు చేసి రైతులకు విద్యుత్తును పునరుద్ధరించి ఔరా అనిపించుకున్నారు.



## ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరిస్తాం




**కొడంగల్, జూలై 28 (జనంసాక్షి):** ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరిస్తామని హరివిల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మురహరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని టేకుల గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో 20 మంది బాల బాలికలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలలో వారి వారి అవసర నిమిత్తం విద్యార్థులకు ప్లేట్లు బ్యాగులు నోటు పుస్తకాలు ల్యాబ్ మెటీరియల్స్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రగతి కై ఫౌండేషన్ అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఇలాగే మునుముందు మరెన్నో సేవలు ఫౌండేషన్ ద్వారా అందించాలని ఆయన అన్నాడు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తమప్ప శ్రీనివాస్ పిఆర్‌టియు నాయకులు మెహరాజ్ ఉపాధ్యాయులు మోహన్, నరసింహారెడ్డి వికాస్ ఏజెన్సీ సిబ్బంది జెమినీ భాయ్,బుజ్జి బాయ్ అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొడంగల్‌లో ముదిరాజ్ సింహ గర్జనను విజయవంతం చేద్దాం

- కూర వెంకటయ్య ముదిరాజ్



**కొడంగల్ జూలై 28(జనంసాక్షి):** ఆగస్టు 3 తేదీన కొడంగల్ నియోజక వర్గంలోని ముదిరాజుల సింహం గర్జన సభను విజయవంతం చేయలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్ తెలిపారు .ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు జిఓ 15 అమలుపరస్తు ముదిరాజులను బిసి-డి గ్రూపు నుండి బీసీఏలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు మూడో తేదీన కొడంగల్ నియోజకవర్గం కేంద్రంలోని రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ముదిరాజుల సింహ గర్జన సభకు కొడంగల్ నియోజకవర్గంలోని ముదిరాజ్ ముదిరాజ్ కుల బంధువులు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ముదిరాజులను బిసి -డి నుండి బీసీ-ఏ లోకి మార్చితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ముదిరాజులు రుణపడి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసగల్ల అరవింద్ గౌడ్ మృతి

- సంతాపం తెలియజేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి



**మొయినాబాద్ జూలై 28 (జనంసాక్షి) :** మొయినాబాద్ మండలం పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాసగల్ల అరవింద్ గౌడ్, మృతి చెందాడని సమాచారం అందిన వెంటనే రెడ్డిపల్లి గ్రామానికి చెరుకున మహేశ్వరం శాసన సభ్యురాలు మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి వారి ఆత్మకు శాంతి కలుగాలని వారి యొక్క భౌతిక కాయని సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది. అలాగే వారి కుటుంబ సభ్యులు ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితోపాటు రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి , నరోత్తం రెడ్డి , రవి యాదవ్ , శ్రీహరి యాదవ్ , మోర శ్రీనివాస్ , జగదీష్ రెడ్డి , రామ్ రెడ్డి , మోహన్ రెడ్డి, శేఖర్, రెడ్డిపల్లి బిఆర్ఎస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ కావలి ప్రవీణ్, కార్యకర్తలు వారి యొక్క భౌతిక కాయాన్ని సందర్శించి వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియజేయడం జరిగింది.

## మత్తడి దూకింది..చేపల వేట మొదలయ్యింది



**బొంరాస్ పేట,జూలై 28 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ కాకరవాణి ప్రాజెక్టు మత్తడి దూకి దిగువకు బొంరాస్ పేట పెద్ద చెరువులోకి ఏటి కాలువ ద్వారా వరద నీరు రావడంతో సోమవారం జాలరులు చేపల వేటలో నిమగ్నమై జనం సాక్షి కెమెరాకు చిక్కారు.హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి కావడంతో అటుగా వచ్చే వాహనదారులు చేపల వేటను తిలకించారు.

## డెలివరీ బాయ్ దాడి కేసులో ముగ్గురు నిందితులకు రిమాండ్



**కుత్బుల్లాపూర్, జులై 28 (జనంసాక్షి) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి లోని పాపిరెడ్డి నగర్ రోడ్డులో ఈ నెల 7వ తేదీన సాయంత్రం ఎం.శ్రీకాంత్ అనే డెలివరీ బాయ్ తన డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వాళ్ళ బైక్ పై అడ్డదిడ్డంగా వెళ్లడాన్ని ప్రశ్నిం చినందుకు శ్రీకాంత్ అనే వ్యక్తి పై ముగ్గురు యువకులు తీవ్రంగా దాడి చేసి గాయపర్చిన కేసులో జగద్గిరిగుట్ట పోలీసులు నిందితులను రిమాండ్ చేశారు. జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం. జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలానికి చెందిన అనిమల దీపక్, శ్రీనివాస్ నగర్ కు చెందిన కడం వసంత్, గుట్ట ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈ. అర్జున్ గౌడ్ అనే వ్యక్తులు గంజాయి మత్తులో దాడి చేస్తున్నట్లుగా అంగీ కరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**కొడంగల్ ,జూలై 28 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ.ఎ.తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, పిసిసి నెంబర్ఎండీ యూసుఫ్ యొక్క కృషితో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉడిమేశ్వరం గ్రామంలో పెదల సొంత ఇంటి కల నెరవేర్చడానికి జె.మాళవిక .కొత్తూరు ఆశమ్మా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణం కోసం ఇంటి స్థలము దగ్గర ముగ్గు వేసి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామం అధ్యక్షుడు:కుమ్మరి శ్రీనివాస్. జె.నరేందర్,ఫీల్డ్ అసిస్టెంట్. జి.మహేష్. నరహరి. అంజిలమ్మ పాల్గొన్నారు.

## ప్రహరీగోడకు అనుమతి ఇవ్వండి




**అల్వాల్, జూలై 28 (జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ జీహెచ్ఎంసి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో యూత్ అసోసియేషన్‌కు కేటాయించిన స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలంటూ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 1982లో అప్పటి మంత్రి పి.జనార్ధన్ రెడ్డి, రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి అసోసియేషన్‌కు కేటాయించారని తెలిపారు. భవిష్యత్తులో భూమి ప్రజావినియోగానికి ఉపయోగపడేలా రక్షణ అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.అశోక్ కుమార్, సీబీ సూర్యప్రకాశ్, మాధవ్, సీబీ రవి, లక్ష్మణ్, సురేష్, శివకుమార్ పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

- తాడిబోయిన రామస్వామి యాదవ్

**శేరిలింగంపల్లి, జూలై 28 (జనంసాక్షి) :** ప్రకృతికి, మనిషికి మధ్య విడదీయరాని అవినాభావ సంబంధం ఉందని, ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా నడుం బిగించాల్సిన అవసరం ఉందని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు కొండాపూర్ పరిధి శారదా హైస్కూల్ నందు సోమవారం నిర్వహించిన పకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందా నరేంద్రబాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆచార్య జి. కిషోర్ కుమార్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ(సెంటర్ ఫర్ఎర్త్, స్పేస్‌సైన్స్ అండ్ ఓసియన్) హాజరయ్యారు. అనంతరం రామస్వామి తోపాటు వక్తలు మాట్లాడుతూ... సకల జీవరాసుల మనుగడకు మూలాధారం పంచ భూతాలైన భూమి, గాలి, నీరు, నింగి మరియు నిప్పులను పకృతే ఈ విశ్వానికి అందించిందన్నారు. అయితే ప్రస్తుత పర్యావరణ వ్యవస్థ సమతుల్యత లోపించి మానవ జీవనం అస్తవ్యస్తమవడంతోపాటు విపత్తులకు గురి అవుతుందన్నారు. ప్రకృతి, వాతావరణ, పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అవసరమని, అయితే ఆధునీకరణ, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, శీఘ్రముగా విస్తరిస్తున్న కార్పొరేటీకరణ శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న పరిణామాలు, మానవుని స్వార్థ పరత్వం పకృతి విధ్వంసం దిశగా కొనసాగుతూ ఉండడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాశులు ప్రకృతిని అనుసరిస్తుండగా భిన్నంగా నడిచి మానవుడు చేసే ప్రతికూల చర్యలవలన పర్యావరణ విధ్వంసం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగంలో విచ్చలవిడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందుల ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయని, వాతావరణ కాలుష్యంతో ఓజోన్ పొరలో ఏర్పడిన రంధ్రాలు అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ, జీవావరణ,



ప్రకృతి విధ్వంసానికి పాల్పడటం వలన అధికసంఖ్యలో వృక్షజాతులు, జంతుజాతులు అంతరించి పోతున్నాయని, మానవుడు ప్రకృతి వనరులను పరిమితంగా ఉపయోగించుకొని తరువాతి భవిష్యత్తు తరానికి అందించాలని వారు అభిప్రాయపడ్డారు. మానవుని విపరీత పోకడల వల్ల గాలి కాలుష్యమవుతుందని, తద్వారా యేటా 70 లక్షల మంది మృత్యువు వాత పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. కలుషితమైన నీరు త్రాగి యేటా 2 లక్షల మంది చనిపోతున్నారు నీతి ఆయోగ్ గణాంకాలు తెలియజేస్తున్నాయని, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల విస్తరణ వలన 85 శాతం చిత్తడి నేలలను ప్రపంచం కోల్పోయిందని, 75 శాతం భూ ఉపరితల మార్పునకు లోనైందని, ఫలితంగా 66 శాతం సముద్ర విస్తీర్ణం ప్రభావితమైందని అధ్యయనాలు తెలియజేస్తుండడం గర్హనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు నిర్మించాలని, గోబర్ గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, విరివిగా మొక్కలు నాటి అటవీ విస్తీర్ణతను పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాజేంద్రనగర్,జూలై28(జనంసాక్షి):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆనందంగా జరిగింది. నాటి విద్యార్థులంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గతం నాటి స్మృతులను నెమరు వేసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు..విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణం నెలకొంది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి, ఇస్మాయిల్, శైలజ, కిషన్, జయ లక్ష్మి, జయశ్రీ, గణేష్, విజయలక్ష్మి, యాదయ్య, ఆయమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ పూర్ లో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం పర్యటన



**కొడంగల్, జులై 28(జనంసాక్షి):** కొడంగల్ మండలంలోని హుస్సేన్ పూర్ గ్రామ పంచాయతీలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సోమవారం నాడు పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సమీక్షిం చారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి రికార్డుల తనిఖీ చేశారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చే మంజూరైన నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నర్సరీల పనితీరు మొక్కల పెంపకం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్రీడ ప్రాంగణం పశువుల షెడ్డులు పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో ముచ్చటి ంచి భూమి చదును చేసే విధానాన్ని తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల్లో నాణ్య త పది దినాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు జోసెఫ్ వినోద్ పర్యవేక్షించారు. వారి వెంట ఎంపీడీవో ఉషశ్రీ, ఏపీడి సరళ, పిఆర్డిఈ, ఎంపీఓ జైపాల్ రెడ్డి ,ఏఈపిఆర్ కిరణ్ రెడ్డి, ఎపిఓ రాములు, డిఆర్డిఏ ఈసీ సైదులు,పరిగి ఏపీవో ఉష, ఏపీఎం వెంకన్న, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సతీష్ ,టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,రాజు పంచాయతీ కార్యదర్శి కొండన్న వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నర్ల సురేష్‌కు ఎమ్మెల్యే అభినందనలు

- హొనరరీ డాక్టరేట్‌కి శుభాకాంక్షలు తెలిపిన మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూలై 28 (జనంసాక్షి):** సామాజిక సేవలలో విశేష కృషి చేసి గౌరవ డాక్టరేట్ అందుకున్న నర్ల సురేష్‌ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందించారు. తమిళనాడులోని హొసూర్ నగరంలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్తంగా నర్ల సురేష్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ – "గత 25 ఏళ్లుగా సామాజిక, ఆధ్యాత్మిక, రాజకీయ రంగాల్లో సురేష్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం. పేదల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు" అని కొనియాడారు. ఈ సందర్భంగా నర్ల సురేష్ మాట్లాడుతూ – "ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోని అరుంధతి ఆసుపత్రి ఉచిత వైద్య సేవలు మాకు ప్రేరణ కలిగించాయి. మేము కూడా మా వంతు సేవా కార్యక్రమాలను చేపడుతున్నాం" అని తెలిపారు.

## పాంబండ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు



**దోమ జులై 28 (జనంసాక్షి):** శ్రావణ మాస తోలి సోమవారాన్ని పురస్కరి ంచుకొని పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గ్రామ, మం డల ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడు ఉండా లని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు దైవ భక్తిని అలవర్చుకోవాలని ప్రతిరోజు దేవాలయాన్ని సందర్శించాలని తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.